
06ATP27_06ATP27.qxd 11-04-2023 PM 10:56 Page 1



## జ్యోతిరావు పూలే ఆశయాలు ఆచరణీయం



పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావుపూలే అనుసరించిన ఆశయాలు ఆచరణీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా కాలేజీ సర్కిల్‌లోని పూలే విగ్రహానికి పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపినాయకులు డిష్‌రాజు, అరవిందరెడ్డి, గొట్లూరు చంద్ర, దుస్సా కృష్ణ, నబీరసూల్, తుంపర్తి పరమేష్, చిలకం సూర్యనారాయణరెడ్డి, గూడూరు నారాయణస్వామి, ఆటో రషీద్, మల్లేనిపల్లి రాజు, చిదంబరయ్య, హరి,పోతుకుంట సూరి, నేలకోట రమణ, మహేష్‌బాబు, ఖాసీంలతో పాటు పలువురు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. టిడిపి నాయకులు కమతంకాటమయ్య, కాచర్ల కంచన్న,ఫణికుమార్, పురుషోత్తం గౌడులతో పాటు పెద్దసంఖ్యలో నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ కులవివక్ష నిర్మూలనకు పూలే విశేష కృషి చేశారని కీర్తించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు తన జీవితం అంతా పాటుపడ్డారని కొనియాడారు. స్ఫూర్తి దాయకమై అందరికీ ఆదర్శవంతంగా పూలే ఆశయాలు ఉన్నాయన్నారు. పూలే కృషితో నేడు అణగారిన కులాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. జ్యోతిరావుపూలే ఆశయాలకు అనుగుణంగా తమ పార్టీ వ్యవహరిస్తుందని వారు తెలిపారు.

## 1,344 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, 3 ద్విచక్రవాహనాలు స్వాధీనం

**- మద్యం తరలిస్తున్న ఒకరి అరెస్టు, నలుగురు పరార్**



పట్టుబడిన వాహనాలు, మద్యంతో సెబ్ సీఐ బి.మారుతీరావు సిబ్బంది

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఉరవకొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని విడపనకల్లు సరిహద్దు గురుముఖ కాలువవద్ద మంగళవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న 1,344 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను (17 బాక్సుల్లోని) స్వాధీనం చేసుకొని మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని సెబ్ సీఐ బి.మారుతిరావు తెలిపారు. కచ్చితమైన సమాచారంతో సిబ్బందితో కలిసి కాపుకాచి వాటిని పట్టుకోవడం జరిగిందన్నారు. దాడుల్లో నెరమెట్ల గ్రామానికి చెందిన హెచ్.రామాంజినేయులు పట్టుబడగా అదే గ్రామానికి చెందిన కురుబ మల్లికార్జున, బోయ వన్నప్ప, కొట్టాలపల్లికు చెందిన కొత్తపల్లి రామాంజినేయులు, పాల్తూరు చెందిన దాసరి హరీష్‌లు పరారయ్యారన్నారు. వారిపై కేసు నమోదు చేసి పట్టుబడిన నిందితుడిని కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారని సీఐ వివరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు శివయ్య, వాసు, జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన ఇంజనీరింగ్ అధికారులు

**- ఆలయంలో అభివృద్ధి పనుల అంచనాలు తయారీకై పరిశీలన**



ఆలయం పరిసరాలను పరిశీలిస్తున్న దేవాదాయశాఖ కర్నూల్ డివిజన్ ఈఈ సతీష్, డీఈఈ శ్రీనివాసప్రసాద్, స్థానిక ఈఓ కె.విజయ్‌కుమార్

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని మంగళవారం దేవాదాయశాఖ కర్నూల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసప్రసాద్ సందర్శించారు. ఆలయ ఆవరణంలో చేపట్టబోయే అభివృద్ధి పనులు శాలహారము నిర్మాణం, రాజగోపురం, ప్రాకారము స్యాండ్ బ్లాస్టింగ్ పనులు చేయడానికి అంచనాలు తయారు చేసే క్రమంలో వారు ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ వారికి పనులు చేపట్టే ప్రదేశాలు చూపించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిప్రధాత మహాత్మా జ్యోతిరావు పూలే

**-నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



జోతిరావు పూలే విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాత వార్త : మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిప్రధాతని ఆయన జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రోడ్డు వెడల్పు సమయంలో తొలగించి నిల్వవుంచిన పూలే విగ్రహానికి ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, టౌన్ బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, ఉపాధ్యక్షులు చంగల మహేష్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యుడు వేల్పుల వాసుదేవుడు, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, మీనుగ ఎర్రిస్వామి, బ్యాళ్ల ప్రసాద్, కురుబ ప్రకాష్, అన్వర్, రఫీక్, అమర్నాథ్, శంకర్, విజయ్, హనుమంతు తదితరులు పాల్గొనానరు.

## ఎస్ఎస్ఎ అధికారి పర్యటన



భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎ అధికారి ఓబుళపతి అగళి మండలంలో పర్యటించారు. జగనన్న విద్యాకానుక నాల్గవ విడత కానుకలు వస్తున్నాయి కావున వాటిని భద్ర పరచడానికి భవనాలను పరిశీలించారు. కెజిబివి భవనం పరిశీలనలో అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఎక్కడెక్కడ వాటిని నిల్వ చేయవచ్చో.. పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. వీరి వెంట ఎమ్మార్సి సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో బావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహాత్మాజ్యోతిరావు పూలే 196వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని అమరాపురం బస్టాండ్ ఆవరణంలో మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహాళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు పూలే అని ఆయన తెలిపారు. జ్యోతిరావు పూలతో పాటు ఆయన భార్య సావిత్రిభాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, మహిళ అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తులని ఆయన కొనియాడారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించడమే కాకుండా, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన వ్యక్తిగా చరిత్రకెక్కాడని ఆయన అన్నారు. విద్య అందరికీ సమానంగా అందాలని విద్య యొక్క విశ్వకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా అతనేనని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగుయువత నాయకుడు తిమ్మరాజు, ఈ శ్వర్, నాయకులు బేకర్లపల్లి రవి, కృష్ణమూర్తి, సుబ్బరాయుడు, డీలర్లు రవి, సోము, మార్కెట్‌బాబు, రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా వాటర్ షెడ్డు పనులకు బిల్లులు

**- ఉపాధి హామీలో మళ్లీ వాటికి బిల్లులా..?**



సమావేశంలో ఈ విషయంపై చర్చిస్తున్న మండల అధ్యక్షులు

అగళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండలంలో ఇటీవల సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం పూర్తి అయింది. ఓపెన్ ఫోరం పూర్తి అయిన తర్వాత వారం రోజుల అనంతరం ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బందితో, ఉద్యోగులతో సమన్వయ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులతోపాటు ఎంపిటిసిలు, ఎంపిపి రేణుకా కామరాజు, మండల ఉపాధ్యక్షులు గాయత్రిహేమంత్, విమల్ ఆరాధ్య, ఎంపిడిఓ నరేంద్రకుమార్ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని పంచాయితీల్లో కొన్ని పంచాయితీల పరిధిలోని ప్రజా ప్రతినిధులు ఉపాధిహామీ పనులు సక్రమంగా జరుగుతున్నాయని, కొన్నిపంచాయితీల్లో సక్రమంగా జరగడం లేదని, అందులో తేల్చారు. మెగా వాటర్‌షెడ్‌లో జరిగిన అప్పుడు బిల్లులు తీసుకుని తిరిగి ఉపాధిహామీలో బిల్లులు తీసుకోవడం ఏంటని వీటిని నిగ్గుతేల్చాలని మండల అధ్యక్షులు అన్నారు. అల్లికెర పంచాయితీలో దాదాపు ఉపాధిహామీ పనుల్లో 30 లక్షల పనులు జరిగితే, దాదాపు 10 లక్షల రూపాయల పనుల అవినీతి జరిగినట్లు సర్పంచు ముద్దరాజు అన్నారు. పాత పనులకు బిల్లులు చేసుకోవడం, ఐడిలు మార్చడం, ఎక్కడో కూలీలు ఉంటే, వారి పేరున బిల్లులు చేసుకోవడం లాంటివి చేస్తున్నారన్నారు. జరిగిన పనులకు మళ్లీ బిల్లులు ఎలా తీసుకుంటారని, వీటిని సక్రమంగా జరిగేటట్లు ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని ఎంపిపి రేణుకా కామరాజు అన్నారు. మండలంలో ఉపాధిహామీలో జరిగిన అవకతవకలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎంపిపి అన్నారు. అందుకు స్పందించిన ఎంపిడిఓ నరేంద్రకుమార్, విచారణ జరిపి, చర్యలు తీసుకుంటామని ఎక్కడో రెండు, మూడు పంచాయితీల్లో అవకతవకలు జరిగినట్లు మీరు తెలిపారని, వాటిపై పరిశీలన జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు హాజరయ్యారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మడకశిర ఏప్రిల్ 11 ప్రభాతవార్త; మహాత్మ జ్యోతి రావుపూలే 196వ జయంతిని పురస్కరించుకొని తేదేపా నాయకులు అమరాపురం బస్టాండ్‌లోని మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో బావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన సంఘసంస్కర్త బలహీన వర్గాల భవితకు మార్గదర్శి మహనీయుడు జ్యోతి రావుపూలే అని మాజీ ఎంపిపిలు ఎల్లొటి ఆదినారాయణ, అశ్వత్థామప్పలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, ప్రకాష్, వెంకటరమణ, కరియన్న, మూర్తి నాయక్, శ్రీనివాసులు, పత్తికుంట నరేష్, మూర్తి, నరసేగౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు జాతీయ మహాసభల గోడపత్రికలు విడుదల



గోడపత్రికలు విడుదల చేస్తున్న ఐఎఫ్‌టియు నాయకులు

గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఈ నెల 16,17,18 తేదీల్లో తిరుపతిలో తలపెట్టిన ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలు,కార్మిక,ఉద్యోగులపై చేస్తున్న దాడుల పై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కర్షకులు, కార్మికులు మహాసభలకు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, చిన్నా, పట్టణాధ్యక్షులు హనుమంతు, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పాయిఖానా నుండి సుంకం వసూళ్ల హక్కుకై 13న సీల్డ్ టెండర్

**- మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్**

ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఉరవకొండ మేజర్‌గ్రామ పంచాయతీకుచెందిన పబ్లిక్‌పాయిఖానానుండి 2023-24సంవత్సరానికి 15-04-2023 నుండి 31-03-2024 వరకు సుంకము వసూళ్ల హక్కుకై ఈనెల 13వతేదీన గురువారం పంచాయతీకార్యాలయంలో సీల్డ్‌టెండర్ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుండి టెండర్ల స్వీకరణ మధ్యాన్నం 3 గంటలకు టెండర్ బాక్సు తెరిచి ఖరారు చేయడం జరుగుందని ఆయన వివరించారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సామాజిక సంస్కరణల సృష్టికర్త మహాత్మాజ్యోతి రావుపూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా పట్టణాధ్యక్షులు వడ్డె రమేష్, నాయకులు రామాంజినేయులు, పురంధర్, కృష్ణమూర్తి, విశ్వనాథ్, గుర్రం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే తిలక్‌నగర్‌లోని ప్రజాసేవ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, మల్లికార్జున, నరసన్న, రామచంద్ర, శ్రీనివాసులు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఎఎస్ఐ నూకయ్య మృతి



మృతి చెందిన ఎఎస్ఐ నూకయ్య (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : గుత్తి అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఎఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నూకయ్య (58) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు,. ఆయన విధినిర్వహణలో వుండగా బ్రెయిన్‌స్ట్రోక్ తగలడంతో అనంతపురంలోని సవేరా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప, గుత్తి సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు, ఎఎస్ఐలు మాణిక్యం, ఆజాద్, తోటి సిబ్బంది, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రామదాసు, తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## విద్యుత్‌చార్జీల పెంపుపై టిడిపి ధర్నా



టిడిపి నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే రీతిలో విద్యుత్ చార్జీల పెంపుదల చేసిందని నిరసిస్తూ మంగళవారం స్థానిక ఎగ్జిక్యూటివ్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన పిమ్మట 8 దఫాలుగా విద్యుత్ చార్జీలు పెంచిందని విమర్శించారు. ఫలితంగా దాదాపు 80 శాతం మేర విద్యుత్ బిల్లులు పెరిగి ప్రజలు చెల్లించలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చార్జీల పెంపు కారణంగా పరోక్షంగా నిత్యావసరవస్తువుల ధరలు పెరిగాయని విమర్శించారు. అనంతరం ఎడిఇ రాజశేఖర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ గ్రామీణ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, టౌన్‌బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ శ్రీనివాసయాదవ్, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, ఎస్‌సి సెల్ కార్యదర్శి దిల్‌కా శీనా, తెలుగుయువత జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌చౌదరి, నాయకులు ఎస్‌ఎం బాషా, గోవిందు, టౌన్‌బ్యాంకు కృష్ణ, రామకృష్ణగౌడ్, మాజీ ఎంపిపి వీరేష్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



పూలే చిత్రపటానికి నివాళుర్పిస్తున్న బిజెపి నాయకులు

రొద్దం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని రొద్దం బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం బిజెపి నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు తొగుట రవిశంకర్, కెఈ పవన్ తిప్పేస్వామి, బిజెపి ఓబిసి మండల అధ్యక్షులు కె. మనోహర్, బిజెవైయం కార్యకర్తలు బి. గోపాల్, వేణుగోపాల్ తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలు అభివృద్ధి కోసం చేసిన పోరాటాలను కొనియాడారు.


## కంకర రోడ్డులో అదుపు తప్పి కారు బోల్తా



బోల్తా కొట్టిన కారు

అమరాపురం , ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అమరాపురం నుంచి విరుప సముద్రం కర్నాటక బార్డర్ వరకు డబుల్ రోడ్డు వేయటానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సంబంధిత గుత్తేదారులు ఆరు నెలల క్రితం పనులు ప్రారంభించి వలస గేటు సమీపం వరకు కంకర వేసి ఆరు నెలలుగా ఏ కారణం చేతనో నిలిపి వేశాడు. కంకర రోడ్డుపై వెళ్తున్న అనేక వాహనాలు ప్రమాదాల బారీన పడ్డాయి. మంగళవారం వలస గేటు సమీపాన కంకర రోడ్డుపై వెళ్తూ అదుపు తప్పి కారు బోల్తా పడింది.అయితే స్వల్ప గాయాలతో బయట పడ్డారు. గత ఆరు నెలలుగా ప్రమాదాలు జరుగుతున్నా గుత్తేదారుడు, అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ట్యాబ్‌ల వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ



వర్చువల్ విధానంలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

కొత్తచెరువు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త 8 వతరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించే ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల యొక్క వినియోగం పట్ల దాదాపు 8 వేల మంది ఉపాధ్యాయులకు వర్చువల్ విధానం ద్వారా శిక్షణను డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీధర్ బాబు, రాధిక శ్రీనివాస్, ప్రసాద్, గోవిందులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఒక్కొక్క స్లాట్‌లో వెయ్యి మంది ఉపాధ్యాయులకు తగ్గకుండా 8 స్లాట్‌లలో ఈ వర్చువల్ శిక్షణా కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ట్యాబ్‌ల వినియోగంపై సైన్స్ (ఫిజిక్స్, బయాలజీ), గణితం, సాంఘిక శాస్త్రము సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులకు వర్చువల్ విధానంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా బైజ్యూస్ యాప్ వినియోగం, పాఠ్యాంశాలు బోధించే క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులు ఎదుర్కొనడంలో, ట్యాబులలో వచ్చే చిన్నచిన్న సమస్యలను వారే పరిష్కరించుకునేలా శిక్షణ ఇచ్చారు. బైజూస్ యాప్ పాఠ్యాంశాలను విద్యార్థులు ఎలా వినియోగించుకోవాలి, తదితర అంశాలపైన సీనియర్ఉపధ్యాయులు వర్చువల్ విధానంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

## పార్టీ ఆశీస్సుల కోసం ఆశావహులు ఎదురు చూపు

**- అధినాయకత్వం రహస్య.. సర్వే !**

అమరాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మడకశిర నియోకవర్గంలో టిడిపి పార్టీ టికెట్ కోసం ఐదు మండలాల్లో ఉన్న టిడిపి ఆశావహులు .. అధినేత ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా దీనిపై అధినాయకత్వం రహస్య సర్వే నిర్వహిస్తున్నట్లు టిడిపి శ్రేణులు చర్చించుకోవడం గమనార్హం. మడకశిర నియోకవర్గంలో టిడిపి పార్టీ నందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్సెస్ మాజీ ఎమ్మెల్యే ఈరన్నల మధ్య వర్గ పోరు రగిలి పోతుండటంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దాదాపు 10 మంది దాకా ఆశావహులు తమ బయోడేటాను పార్టీ అధిష్టానానికి ఇవ్వ డం జరిగింది. అదే విధంగా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు లను కలిసి గతంలోనే తమ బయోడేటాను అందజేశారు. అయితే ప్రస్తుతం ఎన్నికలకు సమయం కొన్ని నెలలు ఉండడం ద్వారా పార్టీ అధినాయకత్వం ప్రస్తుతం రహస్య సర్వేను నియోజకవర ంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మడకశిర నియోకజవర్గంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు అధిష్టానానికి తమ బయోడేటాను అందించడం ద్వారా వారి యొక్క సర్వే ఆధారంగానే పార్టీ నాయకత్వం టికెట్ కేటాయిస్తారని. ప్రస్తుతం ఎవరికి టికెట్‌ను అధిష్టానం కేటాయించలేదని పార్టీ శ్రేణులు , ముఖ్య నాయకులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం అధిష్టానం కూడా బయోడేటా ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నారని మంగళగిరి నుంచి పార్టీ అధిష్టానం పేర్కొంటున్నట్లు టిడిపి నాయకులు చర్చించుకుంటున్నారు. సర్వే ఆధారంగా ఎవరికి పార్టీ టికెట్ ఇస్తారో వేచి చూడాల్సిందే. ప్రస్తుతం టికెట్ కోసం పంపిన కొంత మంది మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో బరిలోకి దిగాలన్న ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు టిడిపి పార్టీ అధిష్ఠానం సర్వే ఆధారంగానే టికెట్ కేటాయిస్తారనే సమాచారం ఉండడంతో ఎవరికి దక్కుతుందో వేచి చూద్దామని స్థానిక టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నారు.

## మతి స్థిమితం లేని మహిళ మృతి



సంపులో పడి మృతి చెందిన మహిళ

రొద్దం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండలం పరిధిలోని రాగిమేకలపల్లి గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు కుమార్తె మతి స్థితిమతం లేని బోయ కవిత (26 ) గ్రామ పంచాయతీ సంపు నీటిలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామ పంచాయతీ సంపు నీటి గుంతకు మూత లేకపోవడంతోనే ప్రమాదవశాత్తు మతి స్థిమితం లేక బోయ కవిత గ్రామ పంచాయతీకి చెందిన నీటి సంపులోకి పడి మృతి చెందినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



కురువ రంగయ్య

శెట్టూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త శెట్టూరు మండలం మాలేపల్లి గ్రామానికి చెందిన కురువ రంగయ్య(60) తండ్రి లేట్ లక్ష్మప్ప మద్యానికి బానిసై టిబి వ్యాధితో సైతం బాదపడుతూ ఉండే వాడు ఈ క్రమంలో ఇంటిలో వారు దండించడంతో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లు, మరల అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స నిర్వహించారు. ఈ సమయంలో మంగళవారం ఆయన చికిత్స తీసుకుంటూ మృతిచెందినట్లు, కేసు నమోదు చేసినట్లు శెట్టూరు ఎస్ఐ తెలియజేశారు.

## టెంపుల్ జోన్‌గా ప్రకటించాలి

**-కొత్తకోట సోమశేఖర్ రెడ్డి**



ఆర్.జె.రత్నాకర్‌ను సత్కరిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పుట్టపర్తిని టెంపుల్ జోన్‌గా ప్రకటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వైఎస్ఆర్‌సిపి సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ను ఆయన తన కుమారుడు చక్రధర్ రెడ్డితో పాటు కలుసుకొని జగనన్న గోరుముద్ద పథకంకు రూ.42 కోట్లతో రాగిజావ పంపిణీలో భాగస్వామ్యమైనందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పుట్టపర్తిని టెంపుల్ జోన్‌గా ప్రకటించేలా చూస్తామన్నారు. ఏప్రిల్ 1వ తేదిన సత్యమ్మ దేవాలయం వద్ద జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతి నిలయంను అశాంతి నిలయంగా మారుస్తున్నారని, పుట్టపర్తి చుట్టూ 7 నుండి 8 కిలోమీటర్ల పరిధిలో ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, పార్టీల సమావేశాలు జరగకుండా చూడాలని ముఖ్యమంత్రికి నివేదిస్తామన్నారు.

## చెక్‌పోస్టు వద్ద రూ.2 లక్షలు నగదు, 44 లీటర్ల మద్యం సీజ్



జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి

బళ్లారి, ఏప్రిల్11, ప్రభాతవార్త ; జిల్లాలో వివిధ చెక్‌పోస్టుల్లో విస్తృతంగా తనిఖీ కార్యం కొనసాగుతున్నది. ఒకేరోజు రూ.2 లక్షలు నగదుతో పాటు 44.46 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ రూ.19,011గా ఉన్నదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి తెలిపారు. సండూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తోరణగల్ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంటు సమీపంలో విజయనగర ఎయిర్‌పోర్టు వద్ద చెక్‌పోస్టు దగ్గర ఎస్ఎస్‌సీ తనిఖీ బృందం వాహనాలు సోదా చేయగా, ఎటువంటి దాఖలాలు లేకుండా తరలిస్తున్న రూ.2 లక్షలు నగదు డబ్బును స్వాధీనపరుచుకున్నట్లు, ఇదే సందర్భంలో జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారులు రూ.18,589 విలువైన 43.38 లీటర్ల మద్యాన్ని, పోలీసుశాఖ నుంచి రూ.422 విలువైన మద్యం స్వాధీనపరుచుకున్నట్లు, జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ కట్టుదిట్టంగా జారీలో ఉండేలా వివిధ బృందాలను నియమించినట్లు, మొత్తం 43 ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు, 27 ఎస్ఎస్‌సీ బృందాలు, ఏడు ఎక్సైజ్ రైడింగ్ టీంలు కార్యాచరణలో తనిఖీలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ బృందం సీజ్ చేసిన రూ.2 లక్షలు నగదును కోర్టు ఆదేశం మేరకు ఎన్నికల అధికారి సమక్షంలో జిల్లా ట్రెజరీ ఆఫీసులో భద్రపరిచి ఉంచినట్లు తెలిపారు.

05ATP11_05ATP11.qxd 12-04-2023 AM 12:12 Page 1



# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## - ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైసిపి ప్రభుత్వం - మరో అవకాశం కల్పించండి - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, ఏప్రెల్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఓరువాయి సచివాలయ పరిధిలోని మద్దెపల్లి గ్రామం నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలతో, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలో గత ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పై అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలను సిమెంట్ కాంక్రీట్‌వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో మాట్లాడి వాటికి సంబంధించిన ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పొజీషన్‌లో ఉన్న వారికి పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత తహసిల్దార్‌తో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లచెరువు మండలం ఓరువాయి సచివాలయం పరిధిలోని మద్దేపల్లి నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు. ఆనాడు జగనన్న తన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి 98.55శాతం పైచిలుకు హామీలను అమలు పరచడం జరిగిందన్నా రు. దేశంలో ఎక్కడా లేనటువ ంటి విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పథకాలను చేపట్టి రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నా రు. కులం, మతం,పార్టీ అనే బేధం లేకుండా కేవలం అర్హతే ప్రామా ణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతున్నదన్నారు. ఏడాదికి మునుపే సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించి అందులో పొందు పరిచిన తేదికి, సమయానికే డిపిటి ద్వారా లబ్దిదారుల ఖాతా లలో సంక్షేమ ఫలాలను జయ చేయడం జరుగుతున్న దన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బం దులున్నా కూడా ప్రతి పేదవా రిని ఆర్థికంగా సామాజికంగా స్వాభలంబన తీసుకురావాలన్న ఆలోచనతో జగన్‌మోహన్‌రెడ్డి ముం దుకెళ్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థలను, వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి లబ్దిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి , వైస్ ఎం పిపి నారాయ ణస్వామి, సహాకర సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రా రెడ్డి, నరసింహారెడ్డి, ఓరువాయి సర్పంచ్ గంగాదేవి, కోఆప్షన్ సభ్యులు బట్టి హైదర్‌వలి, జేసి ఎస్ ఇన్‌చార్జ్‌లు రాజశేఖర్, డైరెక్టర్ ఆదిమూర్తి, వైసిపి నాయకులు హరి, గ్రామ వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



స్టిక్కర్లను అతికిస్తున్న ఎమ్మెల్యే

# మండల అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే

## - ప్రభుత్వ పనులు వేగవంతం చేయండి

నల్లచెరువు, ఏప్రెల్ 11, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు మంగళవారం మండల అధికారులు, సచివాలయ ఇంజనీర్లతో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి రివ్యూ నిర్వహించారు. నల్లచెరువు మండల ప్రాంతంలో ఇప్పటి వరకు జరిగిన ప్రభుత్వ పనులు మరియు జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు ఏ స్థాయిలో ఉన్నాయో సచివాలయం వారిగా ఇంజనీరింగ్ అసిస్టెం ట్‌లను అడిగి తెలుసు కున్నారు. రైతు భరోసా కేంద్రాలు, సచివాల యాలు, హెల్త్ క్లీనిక్‌లకు సంబంధించి మండలంలో ఎన్నింటికి ఎంబుక్ రికార్డు చేశారన్న అంశంపై చర్చించారు. ఉభిచెర్ల గ్రామ సచివాలయ, ఆర్‌బికే , హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు పూర్తి చేసి ఇప్పటికి ఆరు నెలలు పూర్తి అయినా కూడా కేవలం 30శాతం మాత్రమే బిల్లు పెట్టారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజనీర్‌తో ఎందుకు బిల్లు చేయలేకపోయారు అని చెప్పాలని, వారంలోపు చేసిని పనికి పూర్తిగా బిల్లు రైజ్ చేయాలని ఆదేశించారు. వారం తర్వాత మరొకసారి సమావేశం నిర్వహి స్తానని ఆ లోపు మండలంలో ఇప్పటి వరకు జరుగిన మొత్తం పనులకు సంబంధించి ఎంబుక్ రికార్డు చేసి ఎప్పటికప్పుడు జరుగుతున్న పనులకు సంబంధించిన బిల్లును అప్లోడ్ చేసే విధంగా ప్రణాళి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల, ఎంపిపి రమణారడ్డి, మండల స్థాయి అధికారులు, జెడ్పిటిసి , వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంఛ రత్నమ్మ మరియు వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే



రివ్యూకు హాజరైన మండల అధికారులు, సచివాలయ సిబ్బంది

# ఐస్ ఫ్యాక్టరీ ఆకస్మిక తనిఖీ

## - ఇనుము, ప్లాస్టిక్ వ్యర్థాల గోడౌన్‌లో ఐస్ ఫ్యాక్టరీ - ప్యాకింగ్‌లో ఎలాంటి అడ్రస్ లేకుండా ఐస్ క్రీం విక్రయం - కాలం గడిచిన యంత్రాలనే ఉపయోగిస్తున్న యాజమాన్యం - తనఖీ చేసిన ఆరోగ్య విస్తరణ అధికారులు

నంబులపూలకుంట, ఏప్రెల్ 11, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఐస్ ఫ్యాక్టరీని మంగళవారం ఆరోగ్య విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ, రాఘవేంద్రలు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ఐస్ ఫ్యాక్టరీ నడపడానికి కావాల్సిన లైసెన్స్, ఉప యోగించే పరికరాలు,నీటి సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలి ంచడం జరిగింది. ఎండాకాలంలో ప్రతి ఒక్కరూ ఐస్ క్రీమ్ తీసుకోవడం జరుగుతుంది కానీ మీరు తయారు చేసిన ఐస్‌క్రీమ్ ప్యాకింగ్‌లో ఎటువంటి అడ్రసు ్స ముద్రించకుండా ఐస్ క్రీమ్ అమ్మడంతో ఎవరికైనా అనారోగ్యం పాలైతే ఎవరిని అడగాలి, అదేవిధంగా ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీలో వాడే యంత్రాలకు కూడా కాలం గడిచినా వాడుతున్నారు. ప్లాస్టిక్, ఇనుము గోడౌన్‌లో ఐస్ ఫ్యాక్టరీ నిర్వహణ చేయడం ఆ చెత్త చెదారం దుమ్ము, ధూలీ ఐస్‌క్రీమ్‌లు కలుషి తం కాదా అదేవిధంగా మీ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ వల్ల ప్రజలు అనా రోగ్యం పాలైతే ఉన్న తాధికా రు ల ఆదేశాల మేరకు చట్టప రమై న చర్యలు తీసుకుం టామ న్నారు. అలాగే మీ ఫ్యాక్టరీని అనుమ తులు, మిగితా వివరా లన్నీ ఉండేలా చూసుకోవాలని ఒక వారం తర్వాత మళ్ళీ తనిఖీ చేస్తామని తెలిపారు.



ఐస్ ఫ్యాక్టరీని తనిఖీ చేస్తున్న ఆరోగ్య విస్తరణ అధికారులు

# ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో నూతన గృహ ప్రారంభోత్సవం

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇనగలూరు ఎస్సీ కాలనీలో ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గృహాలను మంగళవారం స్పెయిన్ దేశస్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆర్డీటి సంస్థ ప్రతినిధులకు, స్పెయిన్ దేశస్థులకు మంగళహారతులు పట్టి, పూలమాలలు వేసి డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. స్పెయిన్ దేశస్థుల స్పాన్సర్ సిప్‌తో నిర్మించిన 18 గృహాలను గృహ లబ్ధిదారులు రంగురంగుల పూలతో అలంకరించి స్పెయిన్ దేశస్థులచే ప్రారంభోత్స వం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అపన్నులను ఆదుకోవడంలో ఆర్డీటి సంస్థ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఆర్డీటి సంస్థ ప్రతి పేద విద్యార్థి ఉన్నత శిఖరాలను అదిరోహించేందుకు తోడ్పాటు నిస్తోందన్నారు. విద్య, వైద్య రంగంలో ఏనలేని సేవలను అందిస్తోందన్నారు. ప్రతి ఒక్క రూ ఆర్డీటి సంస్థకు తమ వం తు సహాయ సహకారాలు అందించి నిస్స హ యులకు చేయూ త నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ సుదర్శ న్‌రెడ్డి, ఇంజ నీర్ రమేష్, సిఓలు సురేష్, ఆనంద్, సిడిసి మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నూతన గృహం వద్ద స్పెయిన్ దేశస్థుల సందడి

# అమృత్ సరోవర్ పనులను విరివిగా చేపట్టాలి

## - డ్వామా పీడి రామాంజినేయులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : చెరువులను పునరుద్ధరించి భూగర్భ జలాలు పెంపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ సరోవర్ పనులను విరివిగా చేపట్టాలని డ్వామా పీడి రామాంజినేయులు ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలం లోని డబురువారిపల్లి, వెంకటాపురం, సున్నంపల్లి పంచాయితీలలో జరుగు తున్న ఉపాధి పనులను ఎంపిడీఓ పోలప్ప, ఏపిడి శ్రీనివాసరెడ్డితో కలసి పీడి పరిశీలించారు. ఈ సందర్భంగా పీడి రామాంజినేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల్లో పూడిక తీసి నీటిని నిల్వచేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి సాగు, తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా నీరు పుష్కలంగా ఉంటుందన్నారు. ఎండలు మండుతున్న దృష్ట్యా ఉదయం సాయంకాలం పనులు చేయించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. రోజు వారి కూలి రూ 272 ప్రతి ఒక్కరికి వచ్చేలా క్షేత్రస్థాయి సిబ్బంది మార్కింగ్ ఇవ్వాలని ఆదేశించారు. పీడి వెంట ఏపిఓ సోమశేఖర్‌రెడ్డి, జేఈ ఆంజనేయులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు ఉన్నారు.



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న పీడి

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు

## - బాబాయ్ హత్యకేసులో నింధితులను తప్పించి మహిళలపై దాడులా..? - వైకాపా సర్కారుపై దుమ్మెత్తిపోసిన వల్లెపు సోమశేఖర్

కదిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోజురోజుకి మహిళలపై దాడులకు పాల్పడు తున్నారని, దశలేని దిశ చట్టంతో మహిళలు అన్యాయం అవుతున్నారని, వైకాపా సర్కారుపై తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లపు సోమశేఖర్, దుమ్మెత్తిపోశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా సర్కారు చేసిన తప్పిదాలను గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరాచకాలను ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ మహిళా విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణి ఇంటిపై దాడులకు పాల్పడి, అర్థరాత్రి సమయంలో అరెస్టు చేయడం దౌర్భాగ్య మన్నారు. రక్షణగా ఉండాల్సిన పోలీసులే అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా పేరు తెస్తున్నారని ఆరోపించారు. వివేకానందరెడ్డిని హత్య చేసి సంవత్సరాలు గడుస్తున్నా వారిని, నింధితులను కాపాడటంతో ఉన్న శ్రద్ధ మహిళలను రక్షించడంలో వైకాపా సర్కారు పూర్తి స్థాయిలో వైఫల్యం చెందినట్లు విమర్శించారు. దమ్ముధైర్యం ఉంటే బాబాయ్ హత్య నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో వైకాపాకి గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.



వల్లెపు సోమశేఖర్

# ఇఫ్తావు విందులో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

కదిరి ముస్లిం మైనార్టీ ఫోరం నాయకులు మంగళవారం పట్టణంలోని షాలీమార్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తారు విందులో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ముస్లిం మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత శ్రద్ధతో ఉపవాస దీక్షలు చేపడుతారని తెలిపారు. అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




ఇఫ్తారు విందులో పాల్గొన్న టిడిపి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# మళ్లీ ముఖ్యమంత్రి జగనే..

## వైకాపా పట్టణ అధ్యక్షులు బహవుద్దీన్

కదిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో వైకాపా అఖండ మెజార్టీతో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకుంటారని వైకాపా పట్టణ అధ్యక్షులు బహవుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులోని గాంధీ నగర్, దొడ్లడెయిరీ, పోలీస్‌ముసలయ్య వీధి, గౌస్‌పీర్ వీధులలో ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో కౌన్సిలర్ కెఎస్ దిల్‌షాద్‌దునిషాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైకాపా పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదిఅన్వర్, మస్తాన్‌ఖాన్, రాఘవ, వార్డు వాలెంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.



జగనన్నే మా భవిష్యత్తు కార్య క్రమ ంలో పాల్గొన్న వైకాపా పట్టణ అధ్యక్షులు

# యువగళంలో అంబేద్కర్‌కు అవమానం

## - నారా లోకేష్‌పై ఎంఆర్‌పిఎస్ నాయకుల ధ్వజం

పెద్దపప్పూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పెద్దపప్పూరుకు వస్తున్నారని తెలిసి టిడిపి నాయకులు, ఎంఆర్ పిఎస్, సిపిఐ నాయకులు కలిసి పెద్దపప్పూరులోని ఆసుపత్రి సమీపంలో మార్గమధ్యంలో వున్న అంబేద్కర్ విగ్రహానికి ఆయనతో పూలమాలలు వేయించాలన్న ఉద్దేశ్యంతో గత రెండు రోజులుగా నూతనంగా రంగులు వేసి విగ్రహాన్ని ముస్తాబు చేశారు. అయితే మంగళవారం ఎంఆర్‌పిఎస్, సిపిఐ నాయకులు పూలమాలలు సిద్ధం చేసి విగ్రహం వద్ద ఆయన కోసం ఎదురుచూశారు. ఆయన విగ్రహం ముందే పాదయాత్రలో వెళుతూ అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరినా పట్టించుకోకుండా వెళ్లడంతో లోకేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్‌ను లోకేష్ అవమానించాడంటూ విగ్ర హానికి పాలాభిషేకం నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చిన పదవులు అనుభవిస్తూ రాజ్యాంగ నిర్మాతనే అవమానించడం తగదని ఎంఆర్‌పిఎస్ నాయకులు రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆదినారాయణ, సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నాగరాజు, సుధాకర్, లక్ష్మన్న, లక్ష్మీనారాయణ, తదితరులు పేర్కొన్నారు.




అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్, సిపిఐ నాయకులు

# కన్నులపండువగా శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవం

అమడగూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవం సోమవారం రాత్రి వేలాదిమంది భక్తుల నడుమ కన్నులపండువగా సాగింది. అమ్మవారిని అమడగూరు పురవీధుల్లో ఊరేగిస్తూ మహామంగళ హారతి బలిహరణ పూజలు నిర్వహించారు. ఈ జ్యోతి ఉత్సవాలు దాదాపు ఏడు రోజుల పాటు జరుగుతాయని ఇందులో జ్యోతి ఉత్సవానికి ఆంధ్రా, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివస్తారన్నారు. ఈ జ్యోతి కార్యక్రమాన్ని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామానికి చెందిన పొట్ట నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య లక్ష్మీనారాయణమ్మ కుమారులు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తంరెడ్డి, పొట్ట ఉమాదేవి దంపతులు పొట్ట జయదేవరెడ్డి, గీతమ్మ దంపతులు పొట్ట మల్లికార్జునరెడ్డి, పూజిత దంపతులు జరిపించాల్సి వుండగా కొన్ని అనివార్య కారణాలతో వీరి ఆడపడుచు అల్లుడు పూజ రక్షిత్‌రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ఊరేగింపు వెంట వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా, హరికథ, కీలుగుర్రాలు, బుర్రకథ, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైసిపి కన్వీనర్ సూరిరెడ్డి, నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణ, ఒడిసి ఎస్ఐ గోపి, సిబ్బంది, 16 గ్రామాల ఆలయ కమిటీ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

పెద్దపప్పూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆసుపత్రి ఆవర ణలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను మంగళవారం సిపిఐ, ఎంఆర్‌పిఎస్, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆదినారాయణ, ఎంఆర్‌పి మండల గౌరవాధ్యక్షులు వీరనాగరాజు, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి భోగత రామేశ్వర్‌రెడ్డి, సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్య, చేనేత కార్మిక సంఘం నారాయణస్వామి, ఎంఆర్‌పి ఎస్ నాయకులు నాగార్జున, చంద్ర, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# నారా లోకేష్ బహిరంగసభను విజయవంతం చేయండి

యాడికి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని స్టేట్‌బ్యాంకు వెనుక వున్న మైదానంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేయనున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగసభను విజయవం తం చేయాలని టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశానికి యాడికి మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండలంలోని ప్రధాన సమస్యలు ఏవైనా వుంటే అర్జీల రూపంలో నారా లోకేష్‌కు అందచేయవచ్చని ఆయన తెలియచేశారు.



రుద్రమనాయుడు

# నవరత్న పథకాలు ప్రజలకు ఎంతో మేలు - ఎమ్మెల్యే

యాడికి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ నవర త్నాల గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి, బాల రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, చందన శివ, వెంకటరా మిరెడ్డి, పద్మనాభరెడ్డి, తలారి నాగేష్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



మహిళకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# 250 మందికి రంజాన్ తోఫా పంపిణీ

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రంజాన్‌మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 250 మంది పేద ముస్లింల కుటుంబాలకు అల్లా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్‌తోఫాను అంద చేశారు. ఈ సందర్భంగా కల్లైగ ర్ మహమ్మద్ అయూబ్ మాట్లాడు తూ ఉన్నదానిలో పేదవారికి సాయం చేయడం సంతోషంగా వుందన్నారు. ఇంకా ముమ్ముందు పేదవారికి సాయం చేస్తామన్నారు. రంజాన్ మాసంలో పేదవారికి కులమతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని అయూబ్ తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు చీర, 5 కిలోల బియ్యం, కిలో వంటనూనె, కిలో సేమియా, అర కిలో చక్కెర అందచేశారు.



రంజాన్ తోఫా అందచేస్తున్న అయూబ్

# యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన చంద్రశేఖర్‌నాయుడు

యల్లనూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం శింగనమల మండలం ఉల్లికుంటపల్లి వద్ద 67వ రోజు ప్రారంభమైన యువగళం పాదయాత్రలో జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్లు వంద నియోజకవర్గాల మీదుగా సాగుతున్న పాదయాత్రలో నారా లోకేష్ చేయి పట్టుకుని అడుగులో అడుగు వేస్తూ కదం తొక్కడానికి యువత అంతా సిద్ధం అవ్వాలని, రాష్ట్ర చరిత్ర గతిని మార్చబోతున్న లోకేష్ ప్రజాయాత్రను విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న చంద్రశేఖర్‌నాయుడు

# ప్రజా సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 14వవార్డులో మంగళ వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరించారు. అనంతరం వార్డులో సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా వుంటే పరిష్కరించాలని ఆయన అధికారులకు తెలియచేశారు. వైకాపా పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా వచ్చిన మొత్తాన్ని వివరించారు. అదేవిధంగా వృద్ధులను పలుకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# :బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ సమసమాజస్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అణిచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన యుగపురుషుడు జ్యోతిరావుపూలేనన్నారు. పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

యాడికి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కు మార్ తెలిపారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణానికి చెందిన ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు మండలంలోని 30 మంది టిబి వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార విలువలతో కూడిన సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద ్యసిబ్బంది సునీల్, నాగ రాజు, శ్రీనివాసులు, వీరన్న, షబ్బీర్, రమణ ప్రసాద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# యాడికి మండలంలో 149 సెక్షన్ అమలు - ఎస్ఐ

యాడికి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

యాడికి మండలంలో 149 సెక్షన్ అమలులో వున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడుకు నోటీసులు అందచేసినట్లు తెలిపారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు గాని, శాంతిభ్రదతలకు విఘాతం కలిగించే చర్యలుగాని, విద్వేషపూరితమైన ప్రసంగాలు గాని చేయరాదన్నారు. యువగళం కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేయడం గాని చేయరాదని తదితర పోలీసుల సూచనలు, హెచ్చరికలు గుర్తుంచుకుని యువగళం కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప రెడ్డి అధ్యక్షతన పూలె జయంతి వేడుకలు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో మహాత్మ పూలే చిత్రపటానికి పులమాలలు వేసి ఘనంగా పార్టీ శ్రేణులతో నివాళుల ర్పించారు. బడుగు, బలహీన వర్గాల వారి కోసం అంటారాని తనం కుల వ్యవస్థ నిర్మూలన పోరాటానికి ముందు అడుగు వేసి సమసమాజ స్థాపన స్త్రీల పట్లా గౌరవం విద్యకు కృషి చేసిన మహాను భావుడు. బానిస సంకెళ్ళకు పోరాటం కొనసాగి ంచిన సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతిరావు గోవిందరావు పూలే. నవ సమాజానికి సంఘ కర్త బడుగు బళహీన వర్గాల ఆశాజ్యోతి అందరూ కూడ మహాత్మజ్యోతిరావు పూలే బాటలో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, ప్రధాన కార్యదర్శి కడియాల ఫకృద్దీన్, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మసాల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి, సింగనమల మండల కన్వీనర్ పూల ప్రసాద్, వడ్ల అంజనేయులు, నగర మైనార్టీ అధ్యక్షులు శర్మ సొలి, సింగనమల నియోజకవర్గం ఓబిసి చైర్మన్ రామంజి, మ త్రి గారి అంజి, ఎన్ ఎస్ యుఐ నగర అధ్యక్షులు నిశాంతి రెడ్డి, నాయకులు సత్యా, మైనార్టీ రఫీ, ఆదినారాయణ, స్వామి, కుళ్ళాయప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

# పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం -అర్బన్ టిడిపి నాయకులు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

పూలే అశయ సాధనకు కృషి చేద్దామని అర్బన్ టిడిపి శ్రేణులు పిలుపునిచ్చారు. మంగళావారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు అర్బన్ టిడిపి శ్రేణులు మహాత్మ జ్యోతిరావు పూలే జయ ంతిని పురస్కరించుకొని, జడ్పీ కార్యాలయ ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్,బీసీ సెల్ నగర అధ్యక్షులు సీమెంట్ పోలన్న మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని, చదువుల విలువ గురించి అనాడే చెప్పిన మహనీయుడన్నారు. పేద, బడుగు బళాహీన వర్గాల అశాజ్యోతి, సమాజంలో సాంఘిక సమానత్వం కోసం కృషి చేసిన ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో దేవల్ల మురళి, సరిపూటి రమణ, విజయశ్రీ రెడ్డి. స్వప్న, సంఘ తేజస్విణి, సుధాకర్ యాదవ్, కుచి హరి, ముక్తియార్,మార్కెట్ మహేష్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, కుంచుల వెంకటేష్,శిరిశాల రాంబాబు,వడ్డే మురళి, సున్నం శ్రీనివాసులు,ఆటో శంకర్, మనోహర్,బుజ్జి, మల్లికార్జున,రవి,వెంకటేష్, కూల్లయప్ప,చెరెకుతోట పవన్,షరీన గౌసియ, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, వసుందర, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

